క్లుప్తంగా

ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

మల్కాజిగిరి: ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ జల మండలి అధికారులకు సూచించారు. మల్కాజిగిరి, బలరాంనగర్ ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. డ్రైనేజీ, తాగునీటి సరఫరాలో ఇబ్బందులను కాలనీవాసులు ఆయనకు తెలిపారు. ఫిర్యాదులపై స్పందించకపోతే ఎలా అని జలమండలి ఏఈ వేణుగోపాల్‌ను ప్రశ్నించారు. తీరు మారకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మేనేజర్ వేణుగోపాల్, తేజ, రమేష్, సునీల్, శ్రీకాంత్, అభిషేక్ ఉన్నారు.

న్యాయమైన డిమాండ్ల సాధనకు ధర్నా


హబ్సిగూడ ఎస్‌ఈ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఉప్పల్: తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ హెచ్–82 ఆధ్వర్యంలో హబ్సిగూడ ఎస్‌ఈ కార్యాలయ ఆవరణలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ధర్నా నిర్వహించారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను 2017 ఆర్టిజన్‌లో విలీనం చేసుకుని ఐదేళ్లు గడిచినా ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా విధులు నిర్వర్తిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను యాజమాన్యం పట్టించుకోవడం లేదని, పీఆర్సీ కూడా రావడం లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీహెచ్ వెంకట్‌రెడ్డి, కొత్త బాబు, బాలరాజు, జానయ్య, సర్కిల్ అధ్యక్షుడు సిద్దులు, కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, శ్రీను, మోహన్‌రావు, చైతన్య, రవి తదితరులు పాల్గొన్నారు.

వంద మందికి కంప్యూటర్ శిక్షణ


కంప్యూటర్ శిక్షణ తీసుకుంటున్న వారితో రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఉప్పల్: ఉప్పల్‌లో మధుర చారిటెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం సందర్శించారు. నెల రోజులుగా ఈ కేంద్రంలో దాదాపు 100 మంది శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. శిక్షణ తీసుకుంటున్న వారికి ఎలాంటి లోటు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, నిమ్మ సురేందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్ డివిజన్‌లో అవినీతి రాజ్యం


చిలుకానగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ చిలుకానగర్ డివిజన్‌లో అవినీతి రాజ్యమేలుతోందని, ఖాళీ జాగా కనిపిస్తే చాలు గద్దల్లా వాలిపోతున్నారని ఉప్పల్ సర్కిల్ ఏ– బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం డివిజన్ అధ్యక్షుడు కొంపల్లి బాలరాజు ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణపురి, సీతారామ కాలనీ, అంబేడ్కర్‌నగర్, ఇందిరా నగర్, తదితర బస్తీల్లో పర్యటించారు. మేకల శివారెడ్డి, తౌఫిక్, బోరంపేట కృష్ణ, తవిడబోయిన గిరిబాబు, సుర్వీ మురళిగౌడ్, ప్రకాశ్‌రెడ్డిపాల్గొన్నారు.

దోమల స్వైరవిహారానికి చెక్ పెట్టేందుకు..



మల్లాపూర్: దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. నాచారం పటేల్‌కుంట చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు ఎఫ్‌టీసీ యంత్రంతో చేపట్టే పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మొదటిసారిగా ఎఫ్‌టీసీ యంత్రంతో గుర్రపు డెక్క తొలగించే పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహా, బీఆర్‌ఎస్ నేతలు దాసరి కర్ణ, మంగోల్ శివ, శ్రీరామ్ సత్యనారాయణ, రాంచందర్, కట్ట బుచ్చన్న, సుగుణాకర్‌రావు పాల్గొన్నారు.



గ్రీనరీలో.. సెంచరీ..

పచ్చదనంతో కళకళలాడుతున్న 100 పార్కులు

ఒక్కప్పుడు చెత్తాచెదారం, దుర్వాసనతో ఉన్న ఆ ప్రాంతం నేడు పచ్చదనం, స్వచ్ఛతలో ఆదర్శంగా నిలుస్తోంది. ఆ ప్రాంతానికి వెళ్తే ఎటుచూసినా పచ్చదనమే కనిపిస్తుంది. ఎక్కడ ఖాళీ ప్రదేశం కనిపించినా అక్కడ గ్రీనరీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే ప్రాంతం ప్రస్తుతం శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోతోంది. అన్ని రంగాల్లో సత్తా చాటుతోంది. అవార్డులు గెలుచుకుంటూ పీర్జాదిగూడ నగర పాలక సంస్థ ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తోంది. – మేడిపల్లి

- పార్కులు, ఓపెన్ జిమ్‌లను అభివృద్ధి చేసి ప్రజలకు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణంతోపాటు ఆరోగ్యవంతమైన జీవితం అందించేందుకు పీర్జాదిగూడ నగర పాలక సంస్థ ప్రణాళికలు రూపొందించింది. పార్కుల్లో పెద్దఎత్తున చెట్లను పెంచింది. పూల మొక్కలు, వాకింగ్ ట్రాక్‌లు, కూర్చొనేందుకు బెంచీలు, ప్రజల ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేసింది.
- నిత్యం బిజీగా ఉండే ప్రజలకు ఇక్కడకు రాగానే అలసట మరిచి ఆహ్లాదకర వాతావరణంలో సేద తీరేలా సౌకర్యాలు కల్పించారు. దీంతో ఉదయం, సాయంత్రం పెద్దఎత్తున ప్రజలు ఓపెన్ జిమ్‌లు, పార్కులకు వచ్చి వ్యాయామం చేస్తున్నారు. ప్రతి డివిజన్‌లో జిమ్‌లు, పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. పాలకవర్గం, అధికారులు కలిసి నిర్ణయాలు తీసుకుని అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేలా కృషి చేస్తున్నారు.

- ఉదయం, సాయంత్రం హాయిగా సేదతీరేలా..
- ప్రజల ఆరోగ్యానికి 31 ప్రాంతాల్లో ఓపెన్ జిమ్స్
- ఆదర్శంగా పీర్జాదిగూడ నగర పాలక సంస్థ

రూ.90.90 లక్షలతో.. 100 పార్కులు అభివృద్ధి

పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 100 పార్కులను అభివృద్ధి చేసేందుకు అధికారులు, పాలకవర్గం నిత్యం కృషి చేస్తోంది. అందులో భాగంగా రూ 90.90 లక్షల నిధులను



పార్కుల అభివృద్ధికి వెచ్చించారు. ఇప్పటికే 85 శాతం పార్కులను అభివృద్ధి చేశారు. మిగతా 15 శాతం పార్కులో పనులు వివిధ దశల్లో ఉన్నాయి. కాలనీ ప్రజల అభిరుచులకు అనుగుణంగా పార్కుల్లో అన్ని రకాల పచ్చని చెట్లను ఏర్పాటు చేశారు. వాటిలో ఆక్సిజన్, సుగంధ వాసనలు వెదజల్లే వివిధ రకాల మొక్కలతోపాటు అన్ని రకాల పూల మొక్కలను ఏర్పాటు చేస్తున్నారు. స్థానికుల అభిప్రాయాలను తీసుకుని చిల్డ్రన్స్ పార్కులు, ఎడారి మొక్కలతో రాక్ గార్డెన్లను ఏర్పాటు చేశారు. ప్రజలకు వాకింగ్ ట్రాక్‌లను నిర్మించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేసిన భాగ్యనగర నందనవనం, జటాయువు రిజర్వు ఫారెస్టు పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో విస్తరించి ఉన్నాయి.

రూ.1.64 కోట్లతో.. ఓపెన్ జిమ్స్..

31 ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం రూ.1.64 కోట్లతో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. నిత్యం ప్రజలు వ్యాయామం చేసుకునేందు పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారు. అంతేగాకుండా కొన్ని పార్కుల్లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కులకు కుటుంబ సమేతంగా పిల్లలతో వచ్చి ఆనందంగా గడుపుతున్నారు.

పచ్చదనం పెంచే విధంగా ప్రణాళికలు



నగర పాలక సంస్థ పరిధిలోని పార్కుల్లో పచ్చదనం కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసే విధంగా ఓపెన్ జిమ్స్ నిర్మించాం. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా పార్కులు, జిమ్‌లను ఏర్పాటు చేశాం. పార్కుల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటూ ఆహ్లాద వాతావరణం అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. – జక్క వెంకట్‌రెడ్డి, మేయర్ పీర్జాదిగూడ నగర పాలక సంస్థ

ఆడా మగ ఇద్దరూ సమానమే..


ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాణి అన్వేషికి జ్ఞాపిక అందజేస్తున్న లయోల కళాశాల ప్రతినిధులు

అల్వాల్: ఆడా మగ సమానత్వంతోనే అభివృద్ధి సాధ్యమని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాణి అన్వేషి అన్నారు. సమానత్వం లేనిచోట సమస్యలు సహజమని పేర్కొన్నారు. లయోలా అకాడమీ, ఐక్యూఏఐల ఆధ్వర్యంలో సమానత్వంపై బుధవారం సమావేశం చర్చాగోష్ఠి నిర్వహించారు. విద్యార్థుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. సమానత్వంతో ఉపయోగాలను లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ రెవరెండ్ డాక్టర్ ఎల్.జోజిరెడ్డి వివరించారు. జీవితంలో అభివృద్ధి సాధించేందుకు అనుసరించాల్సిన నాలుగు విలువలను లయోలా అకాడమీ వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్ అరుల్ జ్యోతి వివరించారు. శైలజ, డీన్ సరస్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ రీడింగ్‌తో విద్యార్థులకు మేలు


విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

బోడుప్పల్: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్పీడ్ రీడింగ్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన స్పీడ్ రీడింగ్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ భాషా నైపుణ్యాన్ని మెరుగుపర్చేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు ఇలాంటి అద్భుతమైన పోటీలు నిర్వహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. స్పీడ్ రీడింగ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయన ప్రశంస పత్రాలను అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోండి



కంటి అద్దాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

మల్లాపూర్: ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్‌లోని కంటి వెలుగు కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ నెహ్రూనగర్, అశోక్‌నగర్, మర్రిగూడవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెరిపోతుల ప్రభుదాస్, స్థానిక నేతలు నాగారం బాబు, చంద్రశేఖర్, చిన్నదుర్గయ్య, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, బుసాని రఘు, శ్రీకాంత్, ప్రవీణ్, ధన్‌రాజ్, మురళి ఉన్నారు.

జనప్రియ అపార్టుమెంట్‌లో..
రామంతాపూర్: దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కేసీఆర్ ప్రభుత్వం చేపడుతోందని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. జనప్రియ అపార్టుమెంట్‌లో బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు, బీఆర్‌ఎస్ నేతలు గడ్డం రవికుమార్, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీర్జాదిగూడ 17వ డివిజన్‌లో..
మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. డాక్టర్ పి.రామకృష్ణారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జానకి, మేనేజర్ జ్యోతి, వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రమాణాలతో మాంసపు ప్రాసెసింగ్


మహిళలను సన్మానిస్తున్న ఎన్‌ఆర్‌సీఎం ప్రతినిధులు

బోడుప్పల్: చెంగిచర్లలోని జాతీయ మాంస పరిశోధన సంస్థ 24వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఐసీఏఆర్– నేషనల్ ఎనిమల్ రీసోర్స్ ఫెసిలిటీ ఫర్ బయోమెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.జి.రామచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన మాంసపు ప్రాసెసింగ్‌లో సంస్థ ప్రధాన భూమిక పోషిస్తోందన్నారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రొడక్షన్ అందించేందుకు కృషి చేయాలన్నారు. 24 ఏళ్లలో సాధించిన ప్రగతిని జాతీయ మాంస పరిశోధన సంస్థ డైరెక్టర్ బార్బుద్దీ ప్రజెంటేషన్‌తో వివరించారు. రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో 15 మంది దళిత మహిళలకు పౌల్ట్రీఫామ్‌లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతి అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అమ్రిష్ త్యాగి, డైరెక్టర్ షేక్ మీరా, సైంటిస్టులు డాక్టర్ పి.బస్వారెడ్డి, డాక్టర్ సేన్, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరించడం సిగ్గుచేటు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ చీమ శ్రీనివాస్

కుషాయిగూడ: తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ అన్నారు. వచ్చేనెల 12న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను బుధవారం ఈసీఐఎల్ కూడలిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ఉద్యమకారుల ప్రాణత్యాగాలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో వారిని విస్మరించడం సిగ్గుచేటన్నారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని కోరారు. ఉద్యమకారుల సంఘం ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు తాడూరి గగన్‌కుమార్, సురేందర్‌రెడ్డి, బొడిగె రవి, ఆంజనేయులు, విద్యాసాగర్, బాలరాజు, పాండుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రామచంద్రరావు, యాకయ్య, రవీందర్‌రావు, బాలనరసింహ, కనకయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంటీఎస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని వినతి


కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: ఎంఎంటీఎస్ ఫేస్–2లో భాగంగా కొత్త స్టేషన్లు ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ ఇటీవల కేంద్రం ఎంఎంటీఎస్ ఫేస్–2కు నిధులు కేటాయించేందుకు కిషన్‌రెడ్డి చొరవ తీసుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు. మల్కాజిగిరి సర్దార్ పటేల్‌నగర్ వద్ద ఎంఎంటీఎస్ స్టేషన్ల ఏర్పాటుతో పాటు సఫిల్‌గూడ, బొల్లారం, వాజ్‌పేయినగర్, గౌతంనగర్ ఆర్‌యూబీలను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పార్టీ సీనియర్ నాయకుడు శ్రీకాంత్ ఉన్నారు.

పేద విద్యార్థులకు చేయూత



విద్యార్థులకు స్టేషనరీ కిట్స్ అందజేస్తున్న ప్రతినిధులు

కుషాయిగూడ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు చేయూత అందిస్తున్నట్లు ప్రేరణ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. చర్లపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టేషనరీ కిట్స్‌ను అందజేశారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రణాళిక ప్రకారం చదువుకోవాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, ప్రేరణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శరత్ సుదర్శి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రతినిధులు శేఖర్‌రెడ్డి, హేమంత్, రాజు, ప్రవీణ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తా

మల్లాపూర్: పాస్టర్ల సంక్షేమానికి కృషిచేస్తానని బీఎల్‌ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ సూర్యనగర్ డీర్షెబా ఏజీ చర్చిలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన 150 మంది పాస్టర్లకు గోడ గడియారాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యా, వైద్య కోసం బీఎల్‌ఆర్ ట్రస్ట్ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత కటార్ల భాస్కర్, పాస్టర్ ప్రేయర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమోతి, కమిటీ సభ్యులు సురేష్‌పాల్, రంగారావు, శాంతిరాజ్, ఆదాంరాజ్, రత్నరాజ్ పాల్గొన్నారు.


పాస్టర్లకు గోడ గడియారాలను అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



మేడిపల్లి: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని బీఆర్‌ఎస్ నేత మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో బుధవారం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్‌ఎస్ నేత మర్రి రాజశేఖర్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర గొర్రెలు మేకల అభివృద్ధి సమాఖ్య చైర్మన్ దూదిమెట్ల బాల్‌రాజ్ యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, మల్లారెడ్డి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రీతిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, కార్పొరేటర్లు, మేడిపల్లి సీఐ గోవర్ధన్ గిరి, బీఆర్‌ఎస్ నాయకులు పాశం బుచ్చియాదవ్, రాజేష్ నాయక్, మణిరామ్ నాయక్, దేవిసింగ్ నాయక్, శ్రీనునాయక్, రమేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

ఉప్పల్: విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చిలుకానగర్ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ పోల్స్‌ను ఏఈ శ్రీనివాస్, స్థానికులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కొండల్ రెడ్డి, జగన్ తదితరులు ఉన్నారు.


విద్యుత్ సమస్యలను ఏఈకి వివరిస్తున్న బన్నాల ప్రవీణ్

తాగునీటికి ఇబ్బందులు షురూ..

కుషాయిగూడ: వేసవికి ముందే చర్లపల్లి డివిజన్‌లో తాగునీటి కటకట మొదలైంది. దినం దినం తప్పి దినం రావాల్సిన తాగునీరు మూడు నుంచి ఐదు రోజులకు సరఫరా అవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని చక్రిపురం, మారుతీకాలనీ, రెడ్డికాలనీ, భగవాన్‌కాలనీ, లక్ష్మీనరసింహకాలనీ, ఎంఆర్ కాలనీ, ద్వారకాపురి కాలనీ, మీనాక్షినగర్, నాగార్జుననగర్, సాయినగర్, కృష్ణారెడ్డినగర్, శివసాయినగర్ కాలనీల్లో వారం రోజులుగా నీరు సమయానికి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వేసవికి ముందే ఇలా ఉంటే రానున్న రోజుల్లో పరిస్థితులు ఎలా ఉంటాయోనని కాలనీల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై వాటర్ వర్క్స్ అధికారులను పలుమార్లు సంప్రదించినా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని తెలిపారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ కృత్రిమ సమస్య సృష్టిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి తాగునీటి సరఫరాను సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అసమర్థ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్

కుషాయిగూడ: ఎన్నో హామీలు ఇచ్చి.. వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్న అసమర్థ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. కుషాయిగూడలో మంగళవారం రాత్రి నిర్వహించిన బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో తాను ఎమ్మెల్యే కొనసాగిన సమయంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఈ ప్రాంతంలో 12 రిజర్వాయర్లను నిర్మించామన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ అభివృద్ధి కూడా బీజేపీతోనే సాధ్యమవుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనంతో 2015లో ప్రారంభమైన చర్లపల్లి ఓవర్ బ్రిడ్జి పనులు నేటికీ పూర్తి కాలేదన్నారు. రానున్న ఎన్నికల్లో టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి చరమగీతం ఖాయమన్నారు. బీజేపీ నాయకులు నాదం, చల్లా ప్రభాకర్, తాళ్ల ఆనంద్‌గౌడ్, చంద్రకళ, రా జేష్, వెంకటేష్, పవన్‌కుమార్, భరత్, శివ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు విఫలం
మల్లాపూర్: హామీల అమలులో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి అన్నారు. నాచారం రాంరెడ్డినగర్‌లో శక్తి కేంద్ర ఇన్‌చార్జి మేడల దయానంద్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాగోస– బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు పద్మారెడ్డి, అధికార ప్రతినిధి గోపాల్‌గౌడ్, రవి నాయక్, అనితారెడ్డి, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్కా ప్రకాష్, నవీన్, శ్రీధర్‌రెడ్డి, నవీన్‌గౌడ్, ఎల్లేష్, రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.


నాచారం రాంరెడ్డినగర్‌లో..

బీజేపీతోనే దేశాభివృద్ధి
మౌలాలి: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ అన్నారు. మౌలాలి గాంధీనగర్‌లో శక్తి కేంద్రం ఇన్‌చార్జి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమానికి కార్పొరేటర్ సునీత హాజరై కాలనీవాసులతో సమస్యలపై చర్చించారు. బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, బీజేపీ నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కుటుంబ పాలన త్వరలోనే అంతం..
అల్వాల్: రాష్ట్రంలో కుటుంబ పాలనకు ప్రజలు అంతం పలుకుతారని బీజేపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. 8 ఏళ్ల కేసీఆర్ పాలనలో ప్రజల కష్టాలు రెట్టింపు అయ్యాయని మల్కాజిగిరి బీజేపీ నాయకుడు జీకే హన్మంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. నేరేడ్‌మెట్‌లోని అంబేడ్కర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు బీజేపీ నాయకులు బుధవారం పాల్గొన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు న్యాయం చేసే శక్తి బీజేపీకి మాత్రమే ఉందని స్పష్టం చేశారు. మల్కాజిగిరి ప్రజలంతా బీజేపీ వైపే ఉన్నారని, ఇటీవల జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో స్పష్టమైందని పేర్కొన్నారు. బీజేపీ నేతలు దండుగుల వెంకటేష్, అనిల్ రాజ్, అజిత్ సాయి, సుజాత తదితరులు పాల్గొన్నారు.


కుషాయిగూడలో మాట్లాడుతున్న ఎన్వీఎస్‌ఎస్ ప్రభాకర్


మౌలాలి గాంధీనగర్‌లో మాట్లాడుతున్న కార్పొరేటర్ సునీత


నేరేడ్‌మెట్‌లోని అంబేడ్కర్‌నగర్‌లో..